# నీ పాదాలను నాకిమ్మా

*రాగం: ఖరహరప్రియ తాళం : ఆది*

**పల్లవి :** నీ పాదాలను నాకిమ్మా
జగములగన్న ఓ యమ్మా

**చరణం :**

శిరసున దాల్చిన బ్రహ్మకు
సృష్టిజ్ఞానము లెదసోకు
శిరసున దాల్చిన మరి మాకు
సర్గాతీత స్థితి తాకు ...1

శిరసున దాల్చిన శ్రీహరికి
పాలన మర్మము లెద మెదలు
శిరసున దాల్చిన మరి మాకు
పాల్య పాలకగతి వీగు ...2

శిరసున దాల్చిన శర్వునకు
సంహారోద్ధృతి పొంగారు
శిరసున దాల్చిన మరి మాకు
నిత్యా సంహార్యత దక్కు ...3

నీ పాదమ్ములపై పసుపు
లక్ష్మికి మంగళ ముఖరాగము
నీ పాదమ్ముల పారాణి
తాంబూల రసమా వాణికి ...4

నీ పాదాల అందియలు
ఆ వేదాల కాచార్యులు
నీ పాదాల కల కాన్తులు
శ్రీ సచ్చిదానంద విక్రాంతులు ...5